"అమ్మో! వస్తున్నోడు మాయదారి సచ్చినోడు" తుపుక్కున పళ్ల సందుల నుండి ఊసింది రంగమ్మ.

కానిస్టేబుల్ రంగరాజు రంగమ్మపండ్ల బండి దగ్గరికి వచ్చాడు చేతిలో వున్న లాఠీని ఊపుకుంటూ.

"ఏటి యాపారం బాగా జోరుమీద వున్నట్లుందే" వెకిలిగా నవ్వుతూ అన్నాడు.

"ఆఁ! ఏం యాపారం ఈరోజు అసలు బోణీకాలే" చిరాగ్గా ముఖం పెట్టి పండ్లను సర్దుకుంటూ అన్నది

"కబుర్లు సెప్పకు మామూలు ఇటులే. మన విషయం తెలుసుగా బండి వుండదు. యాపారం వుండదు" కోపంగా అన్నాడు రంగరాజు.

రంగరాజు కళ్లల్లోకి ఒక్క క్షణం తీక్షణంగా చూసి 'మాయదారి సచ్చినోడు' అని మనసులో తిట్టుకుని అర్ధరూపాయి తీసి చేతిలో పెట్టింది.

"యాపిల్ బాగా పండిందే" నవ్వుతూ వో కాయ అందుకుని ప్రక్కనున్న మరో బండివైపు నడిచాడు రంగరాజు

"ఈడి జిమ్మడ ఈడి చేతులు ఇరిగి పోనూ" మెటికలు విరిచింది రంగమ్మ.

అలా అందరి నోళ్ళలో నానుకుంటూ మామూళ్ళు అన్నీ వసూలు చేసుకుని ఇంటి దోవ పట్టాడు రంగరాజు.

రంగరాజు వయస్సు నలభై వుంటుంది. మనిషి చాలా దృఢంగా కర్కశంగా వుంటాడు. మనిషేకాదు మాటకూడా కరుకే చిల్లర మల్లర దొంగతనాల కేసులు రంగరాజు పాలిట బడతాయి. రంగరాజు చేతిలో పడ్డవాడు మళ్లీ కొన్నాళ్లదాకా కోలుకోడు. అంత కఠినంగా ప్రవర్తిస్తాడన్నమాట. అందుకని రంగరాజంటే అందరికీ హడల్.

దారిలో వీరాసామి ఎదురయ్యాడు రంగరాజుకు.

"ఏటి గురువా! ఈ యాళ ఎంత సంపాయించినావ్" నవ్వుతూ అన్నాడు ఈరాసామి.

"నా సంపాదన మాటకేంలే. నీ కాఫీ ఖర్చు అంత వుండదు. సాయిబ్బు సంపాదన బాబమ్మ కుట్టుపోగులకు చాలవన్నట్టు నా సంపాదన నా యింటిదాని రోగాలకు చాలటంలే. నీకేటి పెద్ద మార్కెట్ దగ్గర డ్యూటీ పడిందిగా — బోల్డు సంపాదన, చంపుకుంటున్నట్లున్నవ్" నవ్వుతూ బీడీ వెలిగించుకుని ఈరాసామికి ఒకటి ఇచ్చాడు.

"ఆఁ! ఏం సంపాదనలే ఇంటికాడ ఖర్చు లెక్కువయినయ్. నీకేటి తెల్సు నా కత నీవట్లాగే మాట్లాడతావ్." బీడీ వెలిగించుకుంటూ గునిసినట్లుగా అన్నాడు.

"మరి అలా సైదాబీ దగ్గరికి ఎల్దామేటి. ఓ రోజు ఖర్చు లాగించవచ్చు"

"మరి ఆలస్యందేనికీ పద" ఇద్దరూ కూడబలుక్కుని బయలుదేరారు.

సందులు గొందులు దాటుకుంటూ ముచ్చట్లాడుతూ ఇద్దరూ ఊరిచివరకొచ్చి పడ్డారు

ఊరికి దూరంగా ఎవరో విసిరివేసినట్లు అక్కడొక పెంకుటిళ్లూ దాని చుట్టూ ఓ పది గుడిసెలు. ఒక్కొక్క గుడిసెను దాటుకుంటూ బయలుదేరారు. రంగరాజూ, ఈరాసామి రావటం చూసి అంతవరకు బయట నిలబడివున్న పడుచుపిల్లలు, పడుచు పిల్లల్లా కనబడటానికి సింగారించుకున్న ముసలి పడుచులూ లోపలికి చటుక్కున దూరారు. గుడిసెల్లోనుంచి బయటకురాబోతున్న విటులు తిరిగి గుడిసెల్లోకి జార

ఇదేం న్యాయం?

రెంటాల హనుమత్ప్రసాద్

బడ్డారు వీళ్ళిద్దరి కంట పడకుండా వుండే టందుకు.

ఈరాసామిని రంగరాజును చూసి అప్పటి దాకా బురదగుంటలో విహరిస్తున్న వో పంది బెదిరి వాళ్ల ప్రక్క నుండి పరు గెత్తింది.

అప్పుడే వో గుడిసెలో నుండి కండువా దులుపుకుంటూ వో ఆసామి బయటకు వచ్చాడు వెనుక వస్తున్న వీళ్ళిద్దర్నీ చూడ లేదతను తాపీగా ముందుకు నడుస్తున్నాడు గబగబా వెళ్లి చటుక్కున ఆ ఆసామి చెయ్యి ఒడిసి పట్టుకున్నాడు రంగరాజు.

వెనక్కి తిరిగిన ఆ ఆసామి బెదిరి పోయాడు వీళ్ళిద్దరినీ చూసి. అతన్ని చూసి వెకిలిగా నవ్వారిద్దరూ.

"మన ఊరు ఏది" చిక్కగా నవ్వుతూ అన్నాడు రంగరాజు.

"ఈ... ఈ ఊరే!"

"ఆహా! అలాగి జెప్పు" నవ్వాడు ఈరాసామి.

"జేబులో ఎంత వుంది" అడిగాడు రంగరాజు.

వో రెండు రూపాయలు తీసి రంగరాజు చేతిలో పెట్టాడు ఆ ఆసామి. 'అలా దారికి రా' అన్నట్టుగా నవ్వి "మరి నాకేది" బీడీ వెలిగించుకుంటూ అన్నాడు ఈరాసామి.

ఈరాసామి చేతిలోకూడా వోరెండురూపా యలు పెట్టి కండువా దులుపుకుంటూ అక్కడి నుండి జారుకోబోయాడు ఆ ఆసామి.

"ఇదుగో మాట."

రంగరాజు పిలుపు విని ఆగాడు.

"ఎప్పుడూ ఈసారి ఇట్రాక. కుళ్ళి పోతావ్. ముందు డాక్టర్ కాడికి ఎళ్ళు" కరుగ్గా అన్నాడు రంగరాజు అతని వంక చూసి.

ఆ ఆసామి బ్రతుకుజీవుడా అనుకుంటూ అక్కడి నుండి చల్లగా జారుకున్నాడు.

ఇద్దరూ పెంకుటిల్లు ముందు ఆగారు.

దగ్గరగా వేసివున్న తలుపు విూద టక టక మనిపించాడు రంగరాజు.

"ఒసే! అరుంధతీ పాసింజర్లు వచ్చి నట్లున్నారు, తలుపు తీయ్" మగాడి గొంతును మరిపిస్తున్న ఓ గొంతు ఖంగున మ్రోగింది.

"నీ యవ్వ. సుడిసేటి లం... పాసింజర్లం కాదే, నీ రంకుమొగుళ్ళం వచ్చింది" మనసులో అనుకున్నాడు రంగరాజు.

తలుపు తీసిన సుందరాంగి పాసింజర్లకు బదులు పాసింజర్లను కటకటాల వైపు నడిపించే డ్రైవర్లను చూడగానే బెదిరి తలుపు ప్రక్కకు గెంతింది.

ఇద్దరూ తలుపు తోసుకుని లోపలకి అడుగు పెట్టారు.

మంచంమీద కూర్చుని పొగాకు పాయలు విడదీస్తున్న ఓ భారీకాయం అదిరిపడింది వీళ్ళిద్దరినీ చూసి.

"ఓ రంగరాజుగారా! రండి రండి మా ఇల్లు పావనం చేశారు. ఏటి ఈ మధ్య తమరి దర్శనం మాకు కలగటంలేదు. రండి కూర్చోండి" నవ్వుతూ అన్నది తడబాటును కప్పిపుచ్చుకుంటూ.

"ఇదో సైదాబీ! నా దగ్గర నీ వగలు చెల్లవు. ఈయాళ నిన్ను బ్రోతల్ యాక్ట్ క్రింద బొక్కలోకి నెట్టబోతున్నాను. యస్. ఐ. గారు నిన్ను తీసుకురమ్మంటే ఇలావచ్చాం. నీ య్యాపారం ఈ రోజుతో సరి."

"అయ్యో! అదేటి మా మీద మీకు శీతకన్ను పడ్డట్టుంది. మా బతుకులు మీ చేతిలో వున్నాయ్. మీ చెప్పులక్రింద బతికే దాన్ని, నా మీద అంత కోపం జేసుకోవటం న్యాయంకాదు... మన మాటకేటి లేండి. ముందు కాఫీ తెప్పిస్తాను. ఒసే కోటేశ్వరీ రెండు కాఫీ జరా తెప్పించు."

"ఇదో కాఫీలేదు టోపీలేదు. ఇయేళ నీవు యస్. ఐ. గారిని కలవ్వలసిందే, స్టేషన్‌కి వచ్చితీరాల. ఈ సారి నీవు పమ్మర్లి ఎంత దువ్వినా లాభంలేదు మరి" చిరాగ్గా అన్నాడు రంగరాజు.

"అబ్బో! అబ్బో! మరి రంగరాజు గారికి కోపం ముక్కుమీదనే కూరు సుంటుంది" వగలుబోతూ అన్నది సైదాబీ!

"కొత్త పిట్టలు నీ గూటికి ఏమన్నా వచ్చాయా!" నవ్వుతూ అన్నాడు ఈరాసామి

"అలా అడిగారు బాగుంది. ఈమద్దే ఒకటి వచ్చింది. మడిసి భలే వుంటది. కొత్తగా పెళ్లయింది. మొగుడు సన్నాసో డంట. సుఖం దొరక్క తపిస్తున్నది. ఈడకి వచ్చింది ఈ మద్దినే. పిలవ మంటారా."

"ఇదో ఈరాసామి! నీవు గమ్మున వుండు ఇలాగే జెప్పిద్ది. మాటలు నమ్మి ఎళ్ళినా వంటే కుళ్ళిపోతావ్ ఆ."

"అయ్యో! ఎంత మాట. మీకు అబద్ధం చెపుతానా. అలాంటిది నాకాడ ఒక్కటి కూడా లేదు నమ్మండి" నమ్మకంగా అన్నది సైదాబీ.

"ఇట్టాగే నీవు చెప్పిన మాటలు నమ్మినా. ఏమైంది నాలుగు రోజులు కూ రోగం పుట్టింది ఆ చిలుం వదిలించుకోవ డానికి డాక్టరు కాడికి ఎళ్ళితే ఇంజెక్షన్ మీద ఇంజెక్షన్ పొడిచి మరీ డబ్బుగుంజాడు. అది సరే. ఏటి నీ విషయం తెల్చు తొంద రగా" కొద్దిగా కోపాన్ని మొహంలోకి తెచ్చి పెట్టుకుంటూ అన్నాడు రంగరాజు.

రొంటిలో నుండి రెండు పదులు తీసి రంగరాజు చేతిలో పెట్టింది సైదాబీ. "ఇక మరి ఇంతే. బేరాలు అసలులేవు ఇంక నాకాడ చిల్లి ఏగానీ లేదు, ఆ తరువాత మీ ఇష్టం."

"అంతేనంటావ్ మరి! సరే కానీ. వో సారి వచ్చి యస్. ఐ. గారికి కనిపించు ఈ

'నా కవితా రహస్యం'

దోమలన్నీ
దోమలే-
పాములన్నీ
పాములే-
నక్కలన్నీ
నక్కలే-
పులులన్నీ
పులులే...
కాని
మనుష లందరు
మనుషులు కారు...
మనుషుల్లో
దోమలున్నారు
పాములున్నారు
గుంటనక్కలున్నారు
పెద్దపులులున్నారు...
మనిషిలో మనిషినే
చూపటం నా ఉద్దేశ్యం,
అదేనయ్యా నేస్తం
నా కవితా రహస్యం.

— రావి రంగారావు

తాజా వార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.



ఇదేం న్యాయం?

లోగా నేనేదో చెప్పి సర్దివుంచుతాలే. మరి వెళ్లి వస్తాం'' పడవలసింది చేతిలో పడగానే ముఖం ప్రసన్నం చేసుకుని అన్నాడురంగరాజు.

సైదాబీ దగ్గర మామూళ్లు వసూలు చేసుకుని ఇద్దరూ బయటకు వచ్చి పడ్డారు. రంగరాజు చేతిలోని ఇరవైలో నుండి వో పది ఈరాసామి జేబులోకి దూరింది.

సంజె చీకట్లు అలుముకుంటున్నాయ్. వాళ్లు ఆ ప్రదేశం వదిలి బయటపడేటప్పటికి. స్ట్రీట్ లైట్లు వెలుగుతున్నాయి.

''గురువా కొద్దిగా మందు బిగిద్దామేటి'' పెదాలు నాలుకతో తడుపుకుంటూ అన్నాడు ఈరాసామి.

''సరే పద! కోటిగాడి దగ్గర నుండి ఈ మధ్య డబ్బు వసూలు కావటంలే. మందు బిగించినట్లు వుంటుంది కాసిని పైసలూ వచ్చినట్లుంటాయి. పద.''

ఇద్దరూ ఊరికి చివరగానున్న తాటితోపు వైపుగా నడిచారు.

వీళ్లను చూడగానే తోపులో గుడిసె వేసుకుని వ్యాపారం చేసుకుంటున్న కోటిగాడు పరుగెత్తుకు వచ్చాడు.

''రండి! చాన్రోజులయింది. మంచి ఇప్పసారా వుంది. ఇంతకుముందే కాపు దిగింది. కూకోండి'' అంటూ గుడిసె ముందున్న ఇరిగివున్న రెండు కుర్చీ బల్లలను సరిజేసి వాళ్ళిద్దరినీ కూర్చుండ బెట్టాడు.

''కల్తీ ఏమన్నా కలుపుతున్నావా'' రంగరాజు ప్రశ్నకు లేదన్నట్లుగా తల ఊపి ముంతలోనుండి వో రెండు గ్లాసుల్లోకి నిండా నింపి ఇద్దరికీ అందించాడు. వినయంగా. రెండు ఆకుల్లో చీకులు వుంచి వాళ్ళముందర పెట్టాడు.

కోటిగాడి సేవలకు ఇద్దరూ తృప్తి చెంది వాడిదగ్గర మామూలు వసూళ్లు చేయకుండానే అక్కడనుండి కదిలారు

తోపు దాటేటప్పటికి బాగా చీకటి పడింది. రోడ్డుమీదకు వచ్చేసరికి ఇద్దరి బుద్దులు క్రమేపి పనిచేయటం మాని వేశాయి. కోటిగాడు పోసిన ఇప్పసారా బాగా పనిచేయటం మొదలుపెట్టింది.

''ఇదో గురువా! నాబంలేదు. కాళ్లు తేలిపోతూ వుండాయి. మాటల సందట్లో పడి ఇద్దరం మరికాస్త బిగించినాం.

ఎక్కడో పడతాం. కొంచెంగా మందు దిగిన దాకా యాడన్నా కూర్చుందాం. ఏమంటావ్'' మత్తుగా అన్నాడు ఈరాసామి.

"నీవు చెప్పేది కరెక్టే" తల విదిలిస్తూ అన్నాడు రంగరాజు.

ఇద్దరూ అక్కడేవున్న వో చెట్టు మొదట్లో కూలబడ్డారు. ఆ ప్రదేశం ఊరికి చివరగా వుండటంతో జన సంచారం ఏమాత్రం లేదు. ఇదరూ తలలు విచిత్రంగా కదిలిస్తూ చెట్టుకు ఆనుకుని బీడీలు వెలిగించారు.

"ఇందాక స్పైదాబీ చెప్పలా ఏదో కొత్త పిట్ట వచ్చిందని వ్! ఇప్పుడనిపిస్తున్నది. ఓ చూపు చూసినా బాగుండేదని" మందు మత్తెక్కిస్తుంటే ఒళ్ళు విరుచుకుంటూ అన్నాడు ఈరాసామి.

నవ్వాడు రంగరాజు "మరి ఇందాక మందులేదు. పొందు కావాలంటే ఆడనే వుందాయె ఇప్పుడు మందు ఎక్కింది. ఇప్పుడు ఆడదాకా ఎట్టాగా ఎల్లలేం మడిసిజనమకు ముఖ్యంగా మందు దానితో పొందుకావాలి. ఏమంటావ్" నవ్వుతూ అన్నాడు రంగరాజు తల విదిలించుకుంటూ.

"అబ్బ! ఎంత గొప్పగా జెప్పినవ్ గురూ! అదిసరే టైమెంతవుద్ది."

"ఎంతోనా! చాలా తక్కువ అయిద్దిలే.. అదేదో రిక్షా వస్తుంది. ఎవురో అది..."

"ఆపించఘంటావా" రొమ్ము గాలిలోకి ఎక్కుపెట్టి రీవిగా అన్నాడు ఈరాసామి.

"ఆలస్యం చేయకు మరి. రిక్షా దాటేసిద్ది. ఏదన్నా బేరం తాలూకేమో చూద్దాం" చెట్టును ఆధారంగా చేసుకుని లేచి నిలబడ్డాడు రంగరాజు.

తూలుకుంటూ రంగరాజుకంటే ముందు నడిచాడు ఈరాసామి. రిక్షాదగ్గరిగా వచ్చి ఈరాసామిని చూసి చటుక్కున ఆగింది.

"ఎవరూ రిక్షాలో..." కళ్ళు చికిలించి చూస్తూ అన్నాడు ఈరాసామి.

ఆ సరికి రంగరాజు రిక్షాదగ్గరికివచ్చాడు.

"వోరి మూగినాయాలా! నీవట్టా రిక్షా తొక్కేది." రంగరాజు అన్నాడు రిక్షావాడితో.

అవునన్నట్లుగా తల ఊపాడు వాడు.

"వోరు రిక్షాలో మడిసి" అన్నాడు రంగరాజు రిక్షాలోనికి తొంగిచూస్తూ.

"ఆడమడిసలే వుంది" అన్నాడు ఈరాసామి

"దేనికి రిక్షా ఆపించారు" ఆశ్చర్యపోతూ అన్నది రిక్షాలోని స్త్రీ.

"ఎవరునువ్వు యాడనుండి వస్తున్నావ్" కరకుగా అన్నాడు రంగరాజు.

"నా పేరు ఆదెమ్మ. మా మావకు మిర్చి యార్డులో పని. అన్నమిచ్చి వస్తూండ. అదిసరే రిక్షా ఎందుకు ఆపినారు" అమాయకంగా అడిగింది ఆ స్త్రీ.

"గుంటకు అదే" ఈరాసామి రంగరాజు చెవిలో గొణిగాడు.

"దిగు" కర్కశంగా అన్నాడు రంగరాజు.

"దేనికి" భయం భయంగా అన్నదామె.

"ఇవరాలు తరువాత, ముందు దిగు" మత్తుగా అన్నాడు రంగరాజు.

"నేను దిగను" బెదురుతూ అన్నది ఆ స్త్రీ

"దిగవే నంజా! తిక్కరేగిందాకా సేయకు" చెయ్యిపట్టుకుని చటుక్కున క్రిందకు లాగాడు రంగరాజు.

"వోయమ్మో! నన్ను సంపేత్తున్నారు" పెద్దగా కేకపెట్టింది. నోరు మూశాడు రంగరాజు.

"అరిచావా చంపేస్తా పద" అంటూ చటుక్కున రోడ్డువారగా వున్న ఒక చేనులోకి లాక్కునివెళ్ళాడు.

అప్పటిదాకా ఆశ్చర్యంగా చూస్తున్న రిక్షావాడు పులిలావచ్చి రంగరాజు చెయ్యి పట్టుకున్నాడు.

అంతే! ఈరాసామి చేతిలోవున్న లాఠీ వాడి తలమీద నాట్యంచేసింది. ఆ దెబ్బలకు కుప్పలా కూలిపోయాడు వాడు.

"గురువా పని ముగించుకుని రా! జరా కానీ" ఈరాసామి చుట్టుపక్కల కలియ జూస్తూ అన్నాడు.

రంగరాజు చేతిలో గింజుకుంటున్నది ఆ స్త్రీ. అరవటానికి అవకాశం లేకుండా చేత్తోటి నోరుమూసి ప్రక్కనేవున్న పొలంలోనికి గుంజుకు వెళ్ళాడు.

కొద్దినిముషాలు యుగాల్లా గడిపాడు ఈరాసామి రోడ్డుమీద.

రంగరాజు గబగబా వచ్చాడు "తొందరగా పని ముగించుకురా" అంటూ బీడి ఒకటి



రచయితలకు మనవి

కార్టూన్‌లతోను కథలతోను స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరులు జతపరచకపోతే వాటిని త్రిప్పిపంపటం సాధ్యంకాదు. సం

ఫ్రెంచి భాష

పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్‌కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనండి. వివరములకు అడ్మిషన్ ఫారముకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.

Principal,
IMPERIAL INSTITUTES(A.P.W.)
Doriwalan, DELHI-110005.

నెలకు రు. 500 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలెక్ట్రిక్ గైడు రు. 10, వివాహ జీవితం 100 బొమ్మలతో రు. 6, టైలరింగు మరియు కట్టింగు రు. 6, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, మెడికల్ సెల్ఫ్‌గైడు 88 బొమ్మలలో రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, ట్రాన్సిస్టర్ రేడియోగైడు రు. 5, హిందీ స్వబోధిని రు. 5, సబ్బు తయారీ రు. 5. ఒక్కొక్కటి పోస్టేజి రు. 1—50.

ILFA BOOK DEPOT
25 Aligarh

శుభవార్త

నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు
డా. ఎన్. ఎస్. రావు, M.B.H., R.M.P.
గారిని సంప్రదించండి :
రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,
చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాదు,
హైదరాబాదు-500004 (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీర బలహీనత, పూబగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి పన్నగానుండి ఏమందువలన లావు కాకపోవుట అంగములు వుండవలసిన సైజులో వుండక పోవుట, నరములబలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండె దడ, రక్తప్రసరణ ఎక్కువగావడం లేక తక్కువగావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, పొత్తి కడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ ట్రబుల్స్, లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట, స్త్రీల ముట్టు కుట్టునొప్పి, కుసుమవ్యాధి [ఏ రంగైనాసరే] మూత్ర వ్యాధులు, మూలశంక వరిబీజం, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపునొప్పి, నడుమునొప్పి, కీళ్ల వ్యాధులు, వాపు, నీరుచేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనాచర్మము, దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం, మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్సచేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలము : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు.
పరీక్ష ఫీజు రు. 12/—. చికిత్సకు అదనం.

ప్రతి నెల క్యాంపు : 4వ తేదీ: కర్నూలు: రవిప్రకాశ్‌లాడ్జి—5వ తేదీ : అనంతపురం: హోటల్ సప్తగిరి—6వ తేదీ: గుంటకల్: శ్రీలాడ్జి : 7వ తేదీ కడప : ప్రతాప్ లాడ్జి, స్టేషన్‌రోడ్—8వ తేదీ : తిరుపతి: భీమాస్ అనెక్స్ లాడ్జి— 9, 10 తేదిలు : మద్రాసు: కోమలవిలాస్, 5, ఫ్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్, (జి.టి.)—11వ తేది : నెల్లూరు : రాఘవ విహార్— 12 తేదీగుంటూరు : ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్—13, 14 తేదీలు వైజాగ్ బృందావన్‌లాడ్జి, డాబాగార్డెన్స్ — 15, 16 తేదీలు . రాజమండ్రి : శాంతి నివాస్ లాడ్జి — 17వ తేదీ, కాకినాడ : శాంతినివాస్ లాడ్జి, గవర్నమెంటు హాస్పిటల్ ఎదుట—18, 19 తేదిలు : విజయవాడ : మాడరన్‌కేఫ్, గాంధినగర్ — 20వ తేదీ : వరంగల్ : నటరాజ్ హోటల్— 21వ తేదీ నుండి హెడ్డాఫీస్.

SWASTIK

ఇదేం న్యాయం?

వెలిగించుకుని రోడ్డుమీదకు వోసారి దృష్టి నిల్పి ఆ తరువాత రిక్షావాడి వంక చూసి తనలో అనుకున్నాడు 'వీడు ఇప్పట్లో కదలడని.'

హుషారుగా పొలంలోనికి దూకాడు ఈరాసామి. అట్లా వెళ్లినవాడు ఇట్లా పరుగెత్తుకు వచ్చాడు ఆదుర్దాగా.

''గురువా అది కదలడం లేదు. నా కేదో అనుమానంగా వుంది.''

''ఏటి నీ వనేది'' చిరాగ్గా అన్నాడు రంగరాజు.

''అది కదలటం లేదు. చచ్చిందానల్లా పడివుంది.''

ఈరాసామి మాటలకు అదిరిపడ్డాడు రంగరాజు.

ఈరాసామితో పాటు రంగరాజు కూడా ఆ చీకట్లో ఆ స్త్రీ దగ్గర చేరాడు.

ముక్కు దగ్గర గుండెమీద చెయ్యి వుంచి చూశాడు రంగరాజు.

''ఇది చచ్చింది'' అన్నాడు రంగరాజు గాబరాగా.

''ఎట్లా'' బెరుగ్గా అన్నాడు ఈరాసామి

''ఇందాక ఇది వోమారు కేక పెట్టబోయింది. దాని గొంతు గట్టిగా పట్టుకున్నా చస్తుందనుకోలేదు.''

''ముందు ఇక్కడినుండి బయటపడదాం భయం భయంగా అన్నాడు ఈరాసామి.''

పరుగెత్తుకుంటూ ఇద్దరూ రోడ్డు మీదకు వచ్చారు.

''వీడు మనల్ని గుర్తు పట్టాడు. అందుకని వో పని చేద్దాం. కేసు వీడిమీదకు నెడితే సరి. ఏమంటావ్'' స్థిమితంగా గాలి పీల్చుకుంటూ అన్నాడు రంగరాజు.

''ఎట్లా.''

''చెబుతాను జాగర్తగా విను.''

* * *

ఓ ఆరు నెలల తరువాత కానిస్టేబుల్ రంగరాజు హెడ్ రంగరాజు అయ్యాడు. అంత తొందరగా హెడ్ గా వటానికి కారణం ఒంటరిగా వున్న వో స్త్రీ మీద రిక్షావాడు ఒకడు అత్యాచారం జరిపితే సమయానికి అటుగా వెళ్లి విందితుని పట్టుకున్నందుకు అతనికి ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది.